# మ్యారేజ్ డే సెలబ్రేషన్

కొమ్మిడి మత్స్యేంద్రరెడ్డి



"ఏమండి……………" మారుభోజనం వడ్డిస్తూ పిలిచింది శా[?]ద.

"ఊఁ……"

"ఇవాళ సాయంత్రం త్వరగా రావాలి!"

నోటినిండుగా అన్నముద్ద వుండడం మూలాన.... ఎందుకూ అని అడగలేక.... ఎందుకన్నట్టుగా చూశాడు చలపతి.

"అదేమిటీ.... అప్పుడే మర్చిపోయారా...!" కాసింత కోపం.... మరి కాసింత నిష్ఠురతా మిళితమైన కంఠంతో సాగదీసింది శారద.

"హయ్యో.... భగవంతుడా.... ప్రతి విషయాన్నీ మర్చిపోతుండా.... గుర్తుంచు కో[?]కి నా బుర్రే[?]యినా అమెరికను కం[?]రుతే.... అని, అనాలనుకుని కూడా... నోట్లోని ముద్ద ఇంకా నోట్లోనే వుండడంవల్ల అనలేక ... 'అసలు విషయమేమిటే' అన్నట్లు కనుబొమ్మలాకాశానికెత్తి చూశాడు.

"సరిగ్గా సంవత్సరం క్రితం.. ఇదే రోజున నా మెడలో మూడు ముళ్ళు వేశారు.... అదీ జ్ఞాపకం లేకపోతే.... అందులోనూ ఏడాది తిరక్కముందే...." సగంలోనే ఆపి....చేతిలోని గరిటను రుసరుసలాడించింది.

అప్పుడప్పుడే లోనికి దిగజారుతున్న అన్నం మెతుకులు.... గొంతులో ఎవడో

కొంటెవెధవ కూర్చుని నెట్టినట్లుగా ఒక మారే పైకెగబాకినవి. అకస్మాత్తుగా పొలమారడంతో వక్కిరిబిక్కిరియ్యాడు చలపతి.

"అయ్యో కాసిని నీళ్ళు తాగండి" అంటూ ఆదుర్దా గ్లాసందించి నడి తలపై మర్దన చేసింది. ఆ తర్వాత ఇందాకటి తన మాటకు ఏలాంటి జవాబు రాకపోవడంతో మళ్ళీ చెప్పింది "సాయంత్రం త్వరగా రావాలి" అని.

"ఇవ్వాళ మన పెళ్ళిరోజు అయినందుకు సంతోషించాలో విచారపడాలో అర్థం కావడంలేదు." కంచంలో చెయ్యి కడుక్కుంటూ .. అప్పుడు మాత్రం తాపీగా అన్నాడు చలపతి.

"అదేమిటండీ" విస్తుపోయినయి శారదకళ.

"మరేమిటి ఇరవై రెండో పెళ్ళి రోజు రావడమేమిటి, అర్థంలేకుండా.... నిజంగా నే నెందుకు పొరపాటుచేశానో ఇప్పుడర్థమవుతుంది." ఒక్కొక్క వేలునూ విడదీసి తుడుచుకుంటూ.... వేదాంతిలా అన్నాడీమారు.

వెనకే నిల్చున్న శారద గుండెలు గుబగుబలాడినవి. శుభమా అని పెళ్ళి పండగ వస్తే ఆయనదేమిటి పొరపాటంటున్నాడు. విషయమేమిటో పూర్తిగా అర్థంకాకపోయినా అలవాటు ప్రకారం కన్నీరు తన్నుకొచ్చింది.

"మరింకేమిటే .... ట్వెంటీసెకెండ్ వాడువేసినఆముళ్ళేనో ఎనిమిదిరోజుల తర్వాత బిగి చివరేసి ఎంచక్కా.... మన పెళ్ళిరోజు ప్రతియేడూ వస్తు నాడు వచ్చేది కదా. ఇవాళ్టి రోజున జేబిలో ధర్మదాయకుడనే గుమాస్తా వెధవెవడే దేశంలో" షర్టువేసుకుంటూ ఉపన్యాసమిచ్చాడు.

ఆ ఉపన్యాసమంతా విని.. అర్థం చేసుకునేందుకు కొయిదునిమిషాలు పట్టింది శారదకు. అర్థమయినాక తలదువ్వుకుంటున్న భర్తనే చూస్తున్న ఆమె ఫక్కున నవ్వింది.

దువ్వెన అలాగే వేళ్ళమధ్యనవొదిలి పట్టుకుని అద్దంముందునుండి వెనక్కు తిరిగి విరిసిన సిరిమల్లెలా నవ్వుతున్న భార్యవైపు కళ్ళువిప్పుకుని చూశాడు చలపతి.

"ఇందా మీ బాధ.." దువ్వెన లాక్కొని రెండుచేతులనూ వేళ్ళతో నొక్కిపట్టి పక్కపాపిట తీస్తూ ఇంకా నవ్వుతూనే అంది శారద "అందుకేం ఫరవాలేదు ఆ ఏర్పాట్లన్నీ పూర్తిచేశాను మీరు మాత్రం అయిదుకల్లా...రెక్కలు కట్టుకుని గుమ్మంలో వాలండి."

ఆ మాటలు నమ్మలేనట్లు ...ఇంకా అలాగే దిమ్మెరపోయిన భర్తముఖాన్ని పైటచెంగుతో తుడిచి....బుగ్గపై ముద్దు పెట్టుకుని .. ఆఫీసుకు సాగనంపింది.

ఆఫీసుకెళ్ళాడేకానీ.. ఏ పని చేయాలనిపించలేదు చలపతికి, చెంపపై శారద

పెట్టిన ముద్దే.... మాటిమాటికి చెవిదాకా ఎగబాకి అదేపనిగా గుసగుసలా నాగిండి ... అ దునిమి షాలు దనగానే... గాలిలో తేలిపోతూ.. ఇంట్లో వాలిపోయాక అ దుని షాల్తో.

స్నానం చేసి ... పూర్తి ... తర్వాత ... కార్యక్రమమేమిటో ... చీరలో.. ... తున్న భార్యను దగ్గరగా లాక్కుంటూ కొంటెగా అడిగాడు.

"... చూపిస్తారా... ... పద్దండీ... మహారాజాలో ఐస్క్రీమ్.... టాంక్ బండ్పై ... ఆపై 'బ్లూ డైమండ్'లో ... అదీ ప్రోగ్రాం ...నాలుగు నెలలుగా ... కోసం దాచి వుంచిన హండ్రెడ్ ఇదిగో." ... నోటును... ... జేబిలో దోపుతూ.... అందంగా .... ఆలవోకగా ... పోయింది.

కార్యక్రమాలన్నీ జయప్రదంగా పూర్తిచేసుకుని... ఇంట్లో ... "వ్వాట్ నెక్స్ట్.." ... అంటూ... మరింత ... పైట పట్టుకున్నాడు.

పెదాలపై సుతారంగా వేయించుకుని హాలుమధ్యనున్న చెక్క-పార్టీషను వేపు చూపించింది శారద... తర్వాత.. విశాల మయిన కళ్ళను రెండుమార్లు అపురూపంగా మూసి తెరిచింది.... ఆ తర్వాత కనుదోయి ... పడగ్గదివేపు సాగించి.. అతి నాజూగ్గా కన్నుగీటింది.

చూస్తున్న చలపతిగుండె గాలిలోకి ఎగిరిపోయింది. నడుముపై చేయివేసి గదిలోకి ... 

గదిలోకి అడుగుపెడ్తూనే . ఒక్క సారిగా ... వేదికి ... దిరిపోయారిద్దరూ. ... ఏదయినా తగల ... దేమో ... జాగ్రత్తగా తలుపు ... లోనికి తొంగి చూశాడు చలపతి. ... తిరిగ్గా ... ఏదో పిచ్చాపాటీ చెప్పు... ... రెండు గభాలున ... దూకి. ముందున్న మనిషిని చూస్తూనే. వెనక్కి తిరిగి.... పక్కను ... అంతకన్నా ... కనిపించకపోవడం ... తిరిగ్గా తలుపులు మూసి పడగ్గదిలోకి ... . ఏదయినా కాలుతున్న ... ఎస్తుందేమో పసిగట్టాలని వూపిరి బిగబట్టి చుట్టూ పరికిస్తోంది శారద.

ఇంతలో....షర్టులోపల ఏదో జారి నట్టు కావడంతో వులిక్కిపడి చలపతి బొత్తాముల మధ్యనుండి వేళ్ళను అతి జాగ్రత్తగా లోనికిపోనిచ్చి తడుము కున్నాడు. తడిగా తగిలింది చెమట ... చెవుల వెనక నుండి ఛాతీమీదకు రాలి ... అక్కడినుండి చుక్కలు. చుక్కలుగా పొట్టపైకి జారుతోంది.

అప్పటిగ్గాని సందేహ నివృత్తి కాలేదు

అది ఏప్రిల్ నెల .. తలెత్తి చూశాడు ....రేకుల రూపు .

అదీ ఆ వేడికి మూలకారణం..

"అబ్బా.... ఈ రేకులకొంప మండి పోతూంది... ఎప్పటికి మారతామో.... ఆ ఫ్యాను పెట్టు శారూ .." షర్టు విప్పి ... మంచంపై కూలబడ్తూ అలసటగా అన్నాడు.

ఫ్యాను అన్న రెండక్షరాలు వింటూనే తృళ్ళిపడింది శారద. తలను కదిలించకుండానే . అతి నెమ్మదిగా ఖాళీగా వున్న స్టూలువేపు చూసింది. చలపతి కూడా ఆ చూపుల్లో . చూపులు కలిపాడు వుణద కలసిన చోటనే వుంది చెక్క స్టూలు. కాని దానిపై వుండాల్సిన ఫ్యానే అక్కడ లేదు. ఖాళీ స్టూలును... అం న్న ఖాళీగా చూస్తున్న భార్యను మార్చిమార్చి చూశాడు.

"పక్కింటాయనకు జ్వరమంటే... మధ్యాహ్నం యిచ్చానండీ .." తడబడుతూ. బిక్కముఖంతో చెప్పింది.

ఆ సంజాయిషీతో మాత్రం .... చలపతి టాపు లేచిపోయింది. ఏమిటీ.... పక్కింటివాడికి జ్వరమని యిచ్చావా.... ఏడవలేకపోయావ్.... ఈ కుంపట్లో రాత్రంతా ఎలా అఘోరిద్దామనుకున్నావ్ ...." అరిచాడు.

"జ్వరమంటే కాదనలేక........" గుడ్లనీరు గుక్కుకుంటూ నసిగింది....

అప్పటికే చలపతి శరీరమంతా.... అప్పుడే స్నానం చేసినట్లు చెమట బిందువులతో నిండిపోయింది.

'ఓహ్.. ఇంకొక్క క్షణం ఇక్కడే కూర్చుంటే ఒళ్ళంతా కరిగి.... కాలువై వంటింట్లోంచి బయటకు పాకుతుంది .' పాత న్యూసుపేపరుతో విసవిసా విసురుకుంటూ.. విసురుగా ముందుహాల్లో కొచ్చి... కుర్చీలో కూలబడ్డాడు మరింత విసురుగా .

మరో మాట మాటాడడానికి ధైర్యం చాలని శారద మాత్రం బిక్కుబిక్కుమంటూ.. అక్కడికే పరుపు తెచ్చి వేసింది 'ఈ రోజుకోసం తనెంతగా ఎదురుచూసింది .. ఎన్ని కలలు కన్నదని ..మరెన్ని గుసగుసలు ఈ రోజు కోసం గుండెల్లో దాచుకుందో . చివరకిలా అయిందేమిటి....'

దీనంగా నిల్చున్న భార్యనా స్థితిలో చూస్తున్న చలపతి గుండె మాత్రం అప్పుడు తరుక్కుపోయింది. 'అవును పాపం . పక్కింటివాడు జ్వరంతో మూలుగుతుంటే— ఎవరు మాత్రం సహాయం చేయకుండా వుండగలరు.... వుండుకుని కూడా అలాంటి సమయంలో నిరాకరిస్తే....ఎంత కుసంస్కారమవుతుంది....తనే అనవసరంగా కోపం తెచ్చుకుని అరిచాడు. ఎంత బాధపడిపోయిందో

పిచ్చి తల్లి....' ఆలోచిస్తున్న కొద్దీ.... అనురాగం అంతకంతకూ రెట్టింపుగా.... ఎక్కువయిపోసాగింది.

"నన్ను క్షమించు శారూ" శ్రీహరి అలా కళ్ళు టపటపలాడిస్తూ నిల్చున్న భార్యను దగ్గరకు తీసుకుని యెదపై వాల్చుకున్నాడు.

"శారూ. " అంటూ మళ్ళీ ఏదో మొదలుపెట్టిన భర్త పెదాలను మునివేలితో మూసింది శారద. మధ్యనున్న పార్టీషన్ను చూపిస్తూ, "మన ఊపిరి కూడా పక్కవాటాలోకి వినిపిస్తుంది" గుసగుసమంటూ చెవి కొరికింది

'ఇక ఈ రాత్రంతా.. ఎంతో మధురమైన ఈ కాలమంతా . అదేదో సినిమాలో మాదిరి సంజ్ఞలే కాబోలు!' నిట్టూర్చాడు చలపతి.

"ఏమండీ"

ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు చలపతి 'ఎవరబ్బా పిలిచింది' అనుకుంటూ పక్కకు చూశాడు.

అలసిపోయిన శారద ఆదమరచి నిద్రపోతోంది.

"ఎన్నిమార్లు చెప్పానండీ ఒక ఫ్యాను కావాలని. శారదే కనక యిచ్చివుండకపోతే మన మీ పెళ్ళిరోజునాడు ఉడికిపోయి. తెల్లారేసరికి చచ్చిపూరుకునే వాళ్ళం కదా.. " సందేహం లేదు.... పక్కవాటలోని బొంగురు కంఠం సీత మాటే అది.

"ఎలాగూ జ్వరమని చెప్పావుగా.... ఆదివారం. రేపుకూడా వుందనీ.. " మగగొంతుక. అవిరత భర్తకాబోలు .. కిచుమంది.

వింటున్న చలపతి తలపై పైకప్పులాగ పడ్డట్టయి.. బుర్ర గిర్రున తిరిగిపోయింది పడుకున్న శారదను లేపి [illegible] కానీ. ఆ [illegible] ఇంకేం వినవలసి వస్తుందో నన్న భయంతో రెండు చెవుల్లోకి. . రెండు వేళ్ళు దూర్చి కళ్ళు మూసుకున్నాడు.

